TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 134   సోమవారం 06-01-2025   పేజీలు :05   వేల : 05/-

# సివిల్స్‌లో సత్తా చాటిన అభ్యర్థులకు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహం




- ప్రతిభ కలిగిన పేద అభ్యర్థులకు వెలుగులు నింపే ప్రయత్నం

- 20 మంది అభ్యర్థులకు గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కులు అందజేత

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** సివిల్స్‌లో సత్తా చాటిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సాహం అందిస్తోంది. సింగరేణి సంస్థ సహకారంతో ప్రతిభ కలిగిన పేద అభ్యర్థులకు వెలుగులు నింపే ప్రయత్నం చేసింది. సివిల్స్ ఇంటర్వ్యూకు వెళ్తున్న అభ్యర్థులకు ఆర్థిక సాయం చేస్తూ భరోసా ఇచ్చింది.సివిల్స్ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కులను 20 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్ ఆదివారం అందజేశారు.ఈ ఆర్థిక సహాయం సివిల్స్ అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.అత్యంత వెనుకబడిన బిహార్ నుంచి సివిల్స్‌కు అత్యధికంగా ఎంపికవుతున్నారు. బిహార్‌లో ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది సివిల్స్‌కు ఎంపికవుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. అలాంటి సహకారం అందించాలనే ఆలోచనతోనే సివిల్స్ అభ్యర్థు లకు ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఇది ఆర్థిక సాయం కాదు. అభ్యర్థులకు అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులు ప్రత్యక్షంగా నైనా, పరోక్షంగానైనా రాష్ట్రానికి సేవ చేయాలన్నారు.గ్రూప్ 1 సహా అనేక ఉద్యోగాల భర్తీ చేస్తుంటే.. నిరుద్యోగులను రెచ్చగొట్టి కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల 143 ఉద్యోగాలు ఇచ్చామని. గతంలో ఎన్నడూ లేని విధంగా 563 గ్రూప్ 1 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ఇన్ని ఉద్యోగాలు ఇస్తుంటే తట్టుకోలేక.. ప్రతిపక్షాలు అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేసుకుంటూ వస్తోందన్నారు. సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఏదైనా సాధించాలనే తపన, కష్టంతో కూడిన కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుందని ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్‌లో సెలెక్ట్ కావాలని ఆకాంక్షించారు.

# ఈ నెల 11 నుండి తెలంగాణలో సంక్రాంతి సెలవులు



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** బడికెళ్లే పిల్లలకు అన్నింటి కంటే ఇష్టమైనవి సెలవులు. స్కూల్స్‌కు ఎప్పుడెప్పుడు హాలిడేస్ ఇస్తారా అని ఆత్రుతగా ఎదురు చూస్తుంటారు. అమ్మమ్మ, నానమ్మల వాళ్ల ఊరికి వెళ్లి ఎంజాయ్ చేసేందుకు, ఫ్రెండ్స్?తో కలిసి హాయిగా ఆడుకునేందుకు ఎప్పుడెప్పుడు సెలవు దొరుకుతుందని చూస్తారు. తెలంగాణలో పెద్ద పండుగలైన దసరా, సంక్రాంతి సమయాల్లో అయితే హాలిడేస్? ఎప్పుడొస్తాయా? అని పిల్లలే కాదు వారితో పాటు తల్లిదండ్రు లు చూస్తుంటారు. తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది.ఈ నెల 11 నుంచి జనవరి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. పాఠశాలలు తిరిగి జనవరి 18న అంటే శనివారం తెరుచుకోనున్నాయి. సెలవుల పై క్లారిటీ రావడంతో విద్యార్థుల తల్లిదండ్రు లు పిల్లలను సొంతూళ్లకు తీసుకెళ్లడానికి ప్లాన్ చేసు కుంటున్నారు. సంక్రాంతి పండక్కి సొంతూరికి వెళ్లి స్నేహితులు, బంధువులతో కలిసి ఆనందంగా గడపేందుకు సిద్ధం అవుతున్నారు.

# ఓయో సంచలన నిర్ణయం

- ఇకనుంచి పెళ్లి కాని జంటలకు రూమ్స్ ఇవ్వరు




**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** ఓయో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి పెళ్లి కాని జంటలకు రూమ్స్ ఇవ్వమని,ఇక పై పెళ్లి కాని జంటలకు రూమ్స్ బుకింగ్స్ లేదంటూ తేల్చిచెప్పింది ఓయో.ఈ మేరకు చెక్ ఇన్ పాలసీలో కీలక మార్పులు తీసుకొచ్చింది.ఇకపై పెళ్లి కాని యువతీ, యువకులు ఓయో రూమ్స్ లో చెక్ ఇన్ చేసేటప్పుడు వారి రిలేషన్షిప్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ఐడి ప్రూఫ్స్ అడగనుంది.సరైన ఐడి ప్రూఫ్ లేకపోతే బుకింగ్స్‌ను తిరస్కరించే అధికారాన్ని పార్టనర్ హోటల్స్‌కు ఇస్తున్నట్టు ఓయో చెప్పుకొచ్చింది.మొదటగా మీరట్‌లోని ఓయో భాగస్వామి హోటల్స్‌లో చెక్ ఇన్ పాలసీని ప్రారంభించింది.అక్కడి నుంచి వచ్చే గ్రౌండ్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కంపెనీ ఈ కొత్త రూల్స్ ని మరిన్ని నగరాలలో అమలు చేయనుంది

# సెల్ఫీ వీడియో తీసుకుంటూ యువకుడు ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** సెల్ఫీ వీడియో తీసుకుంటూ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. కౌటాల మండలం బోదంపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు ఒక యువతిని ప్రేమించాడు. ఇటీవలే ఆ ప్రేమ బ్రేక్ అప్ కావడంతో మనస్తాపానికి గురైన వెంకటేష్ ఆదివారం ఓ సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంకటేష్‌ను హుటాహుటీన ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అదుపుతప్పి బోల్తా పడ్డ పోలీస్ వాహనం




**వరంగల్ (మన వెలుగు) జనవరి 05 :** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలో ప్రమాదం చోటుచేసుకుంది. వరంగల్ వెళ్తున్న భట్టి విక్రమార్క కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎస్ఐ చెన్నకేశవులు, డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రాణాపాయం తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# వైకుంఠ ఏకాదశికి టిటిడి స్థానిక ఆలయాలలో విస్తృత ఏర్పాట్లు



**తిరుపతి (మన వెలుగు) జనవరి 05 :** జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి స్థానిక ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు. నందలూరు శ్రీ సౌమ్యనాథస్వా మివారి ఆలయంలో :- అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలోని శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం, ఉదయం 8.30 గంటలకు లక్ష తులసీ అర్చన నిర్వహించనున్నారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.45 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. జనవరి 13న గోదా కల్యాణం, జనవరి 15న పార్వేట ఉత్సవం జరుగనుంది.
ఆవులపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో చిత్తూరు జిల్లా సోమల మండలంలోని ఆవులపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3 నుండి 3.30 గంటల వరకు తిరుప్పావై జరుగనుంది. అనంతరం ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుండి 10.30 గంటల వరకు స్వామి అమ్మవార్లు తిరుచ్చిపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.చిత్తూరు జిల్లా సదుం ( మం)బొర్రగమంద శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3 నుండి 3.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు, అభిషేకం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుండి 10.30 గంటల వరకు స్వామి అమ్మవార్లు తిరుచ్చిపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్నపన తిరుమంజనం,చక్రస్నానం నిర్వహించను న్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామోత్సవం జరుగనుంది.పుంగనూరులోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామున 12.05 నుండి 12.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. తెల్లవారు జామున 2 నుండి రాత్రి 10.30 గంటల వరకు భక్తులను వైకుంఠ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరగనుంది. అనంతరం రాత్రి కైంకర్యాలు నిర్వహిస్తారు.చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం వెంగలపల్లి గ్రామంలోని రాజనాలబండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి మరియు శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.చిత్తూరు జిల్లా పులిచెర్ల (మం) మంగళం పేటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి పురస్కరించు కుని ఉదయం 6 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.అదేవిధంగా తిరుచానూరులోని శ్రీనివాస ఆలయం, అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం, కాకినాడ జిల్లా పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, చిత్తూరు జిల్లా గంగవరం (మం) కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

**వరంగల్ (మన వెలుగు) జనవరి 05 :** రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందాడు. మట్టెవాడలో రోడ్డుపై వెళ్తున్న కానిస్టేబుల్ ను వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న కానిస్టేబుల్ ను ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ పరిస్థితి విషమించటంతో కానిస్టేబుల్ మృతి చెందాడు. మృతదేహాన్ని పరిశీలించి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్‌రాజుగా గుర్తించారు పోలీసులు.



# గర్ల్స్ హాస్టల్ బాత్రూం వీడియోల కేసులో ఇద్దరు అరెస్ట్

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ హాస్టల్ బాత్రూం వీడియోల కేసులో బిహార్‌కు చెందిన కిశోర్, గోవింద్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.వీరిద్దరూ దురుద్దేశపూర్వకంగా అమ్మాయిల బాత్రూంలోకి తొంగిచూసినట్లు, విద్యార్థినులను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసినట్లు గుర్తించారు. విద్యార్థుల ఫిర్యాదులను పట్టించుకోలేదని ఆరోపణలు నైపథ్యంలో కాలేజీ ఛైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, వార్డెన్ ప్రీతిరెడ్డితో సహా ఏడుగురిపై కేసు నమోదు చేశారు పోలీసులు.

# ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** ప్రపంచ తెలుగు సమాఖ్య 12 వ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలంగాణ సమాఖ్య ప్రారంభమైందని.ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని,దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు, దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు,ఎన్టీఆర్, కాకా, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారు.కానీ ప్రస్తుతం దేశ రాజకీయాల్లో తెలుగువారి ప్రాభవం తగ్గింది.రాజకీయం, సినీ,వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మరిచిపోవద్దు. పరభాషా జ్ఞానం సంపాదించాలి,మన భాషను గౌరవించాలి తెలుగు భాషను గౌరవిస్తూ ఈ మధ్య కాలంలో మా ప్రభుత్వ జీవోలను తెలుగులో ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని,నేను విదేశాలకు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లిన సందర్భంలో ఎంతోమంది తెలుగువారు నన్ను కలిశారు.వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి, తెలంగాణ అభివృద్ధికి సహకరించండని,తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో మేం ముందుకు వెళుతున్నామని, ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలని తెలిపారు.

# రాష్ట్రంలో హెచ్ఎంపివి కేసులు లేవు

**- వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**- ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి**



**అమరావతి (మన వెలుగు) జనవరి 05 :** చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్) కి సంబంధించిన కేసులు రాష్ట్రంలో ఎక్కడా లేవని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు ఆమె పేర్కొన్నారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుండి 10 రోజులలోగా బయటపడతాయన్నారు. హెచ్ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు వుంటాయన్నారు. దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని ఆమె తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు.వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవాలన్నారు. రద్దీగా వుండే ప్రదేశాలకు దూరంగా వుండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా వుండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్ర పోవాలని సూచించారు. వైరస్ లక్షణాలు కన్పించిన వారు క్వారంటైన్ లో వుండటం మంచిదని ఆమె తెలిపారు. వైరస్ సోకిన వ్యక్తులు లేదా లక్షణాలు కన్పిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఉపయోగించిన టవల్స్, రుమాళ్ల వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచు కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేరయాదని సూచించారు. అదే విధంగా వైరస్ లక్షణాలున్న వ్యక్తులకు సమీపంగా ఇతరులు వుండకూడదన్నారు. వైరస్ సోకినట్లు అనుమానం వున్న వారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, ఎటువంటి సొంత వైద్య చేసుకోకూడదని ఆమె సూచించారు. ఇప్పటి వరకూ హెచ్ఎంపివికి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స అనేది లేదన్నారు. వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ తెరపీ వంటివి ఇవ్వటం జరుగుతోందన్నారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రులలో తగిన చికిత్స అందిస్తారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి తక్కువ స్థాయిలోనే వుందని, ఇప్పటి వరకూ మన భారత దేశంలో కానీ, ఏపీలో కానీ ఎక్కడా కేసులు నమోదు కాలేదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయని డాక్టర్ పద్మావతి వివరించారు.

# సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 05 :** సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి,శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్లను,డైరీలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పురుష వృద్ధులకు ఆంధ్రప్రదేశ్ వలె తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో 50 శాతం రాయితీని తెలంగాణ ప్రభుత్వం కల్పించాలని,సీనియర్ సిటీజేన్స్ కు ప్రత్యేకంగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టంలో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించడానికి ,రైలు ఛార్జీల్లో సీనియర్ సిటీజేన్స్ కు అపి వేసిన రాయితీని పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని,హైదరాబాద్ లో,అన్ని జిల్లా,డివిజన్ కేంద్రాల్లో సీనియర్ సిటీజేన్స్ కార్యక్రమాల నిర్వహణ కోసం భవనాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి,ప్రభుత్వ నిధుల తో నిర్మించాలని,వృద్ధులకు అన్ని ప్రభుత్వ,ప్రభుత్వ సహాయం పొందుతున్న ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్సలు అందించాలని,వృద్ధాశ్రమాలు లేని జిల్లాల్లో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం సాయం చేయాలని ఎమ్మెల్సీ కి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,/కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకు లు దిండిగాల విఠల్, ఇక్బాల్, సయ్యద్ యూసు ఫ్,నారాయణ,యాకూబ్ హుస్సేన్,జాఫర్, బొబ్బటి కరుణ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 05 :** యాభై ఏళ్ల రాజకీయ జీవితం నిరంతరం ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని భవిష్యత్తులో ప్రభుత్వంలో కీలక బాధ్యతలు పొందాలని ప్రజా ప్రభుత్వానికి మరింత సేవలు అందించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు.ఆదివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పలుమార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా ప్రజల మధ్యలోనే ఉండే నిరాడంబర నాయకుడు జీవన్ రెడ్డి అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులు అధిరోహించాలని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి,కుర్ర పోచయ్య,జీడి రమేష్, సలీమొద్దిన్,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్,మూల జైపాల్,జ్యోతి రెడ్డి, మెరాజ్,షేహెన్నా,అష్రఫ్,అజ్మత్, మహమ్మద్ భారీ,ఇమామ్,రాజ్ కుమార్, నదీమ్,బషీర్,మాసుమ్ ఖాన్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# 25 వేల విలువ గల గంజాయి పట్టివేత

- నలుగురు నిందితుల అరెస్ట్
- 3 సెల్ ఫోన్లు 2 ద్విచక్ర వాహనాలు సీజ్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 05 :** పెగడపల్లి మండలం గంజాయి కలిగి ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నర్సంపేట గ్రామంలో నిర్మాణస్య ప్రాంతంలో గంజాయితో నలుగురు వ్యక్తులు ఉన్నారన్న సమాచారం మేరకు రెక్కీ నిర్వహించగా గంజాయితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వీరిలో ముగ్గురు పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన వారు కగా మరొకరు కొత్తపెల్లి కరీంనగర్ కు చెందిన వారని గుర్తించారు.వారి నుండి సుమారు 25వేల విలువ గల కిలో గంజాయి ని మూడు సెల్ ఫోన్లు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.నిషేధిత గంజాయి కలిగి ఉన్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రవి కిరణ్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి రవిచందర్, సిఐ నీలం రవి అభినందించారు.

# విద్యార్థి యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్

**ఖమ్మం (మన వెలుగు) జనవరి 05 :** విద్యార్థి యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేధించి, సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వీ రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సింగరేణి మండల కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,విద్యార్థి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ లలో పది రూపాయల నుండి ప్రారంభమై లక్షల రూపాయలు బెట్టింగు లు పెట్టి పోగొట్టుకొని అప్పుల పాలై వందలాది మంది యువ కులు జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని వార న్నారు. బెట్టింగ్స్ యాప్స్ వల్ల వేలాది మంది కుటుంబాలు అప్పుల పాలై నాశనమై రోడ్ల మీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బెట్టింగ్ యాప్స్ వైపు యువకులను ఆకర్షించేందుకు కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఇంస్టాగ్రామ్ యూట్యూబ్లో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ యువకులను ఆకర్షిస్తున్నారు. ఆకర్షణకు గురైన యువకులు బెట్టింగ్ యాప్స్ లో ముందు తక్కువ అమౌంట్ పెట్టి గెలుచుకొని తర్వాత పెద్ద మొత్తంలో అమౌంట్ పెట్టడంతో అమౌంట్ రాక యువకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ లలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాము, ప్రశాంత్ ప్రవీణ్ భరత్ హరి దేవరాజు ఉదయ్ పాల్గొన్నారు.




# కలం స్నేహం ఆధ్వర్యంలో కాలసూచి ఆవిష్కరణ



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 05 :** కలం స్నేహం సంగీత, సాహిత్య, సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ మాన్ గోపాల్ ఆచార్య పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ గ్రామీణ సి.ఐ శ్రీ రామకృష్ణ నూతన గారు సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ, నేటి సమాజంలో కవులు కళాకారుల పాత్ర ఆవశ్యకతను మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, చుక్కలన్ని వేరువేరుగా ఉన్నప్పుడు అవి అందంగా కనిపించవని ఒక్కో చుక్కను కలుపుతూ ముగ్గు వేస్తే అది అందంగా కనిపిస్తుం దని అందరూ ఐకమత్యంతో కలిసి మెలిసి ఉన్నప్పుడే సమాజం బాగుంటుందని తెలియజేశారు.అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించడ మైనది. కార్యక్రమం లో అతిథులు తెరవే అధ్యక్షులు శ్రీ నేరెళ్ళ హనుమంతు, కంటి వైద్యులు ఉప్పు కృష్ణంరాజు, నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్యక్షురాలు దేవి ప్రియ, రాష్ట్ర సంయుక్త కార్యద ర్శులు కడారి దశరథ్, కొండూరు పోతన్న , ఉపాధ్యక్షులు శ్యామల రాణి రాజు కుమార్ రెడ్డి,కట్కం నారాయణ, తోడి శెట్టి రవికాంత్, విశ్వ హిందూ పరిషత్ ప్రముఖులు పతికె రాజెందర్, జిల్లా కార్యదర్శి మూర్తి ప్రభాకర్ ముగ్గుల పోటీ లో వాణి శ్రీ, స్నేహ,వర్ష,కవిత, గాయత్రి,ప్రణవ శ్రీ గాయనీ గాయకులు తోట గంగాధర్,రాజ్ కుమార్, రవికాంత్, నారాయణ కవులు కవయిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యం అందరినీ ఆకట్టుకుంది.

# బంక్ యజమానిపై కేసు నమోదు




**నల్గొండ (మన వెలుగు) జనవరి 05 :** బాల కార్మికునితో పెట్రోల్ బంక్ లో పనులు చేయిస్తున్న బంక్ యజమానిపై కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాల కార్మికుల నిర్మూలనకై ప్రతి ఏడాది జనవరి 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ తనిఖీల్లో భాగంగా ఆపరేషన్ స్మైల్ టీంఎస్ఐ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని శెట్టిపాలెం గ్రామం నార్కట్ పల్లి- అద్దంకి రహదారిపై ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో బాల కార్మికునితో పనులు చేయిస్తున్నట్లు గుర్తించారు.పెట్రోల్ బంక్ యజమాని శాగా జయేందర్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని వేములపల్లి పోలీసులకు సిఫారసు చేశారు.ఈ సందర్భంగా వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పవర్ రామారావు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 05 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మిని స్టేడియం లో నిర్వహించే ఉత్సవాల్లో ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ , మరియు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ అభిలాష అభినవ్ , ఎస్పీ జానకి షర్మిల , అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాయింట్ కలెక్టర్ కిషోర్, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి రామారావు పటేల్ ఎంపీ గెడం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బీజేపీ నాయకులు, జిల్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 5 అంతస్తుల భవనాన్ని కూల్చివేసిన హైడ్రా

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలోని 5 అంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు.భవనం మెయిన్ రోడ్ పక్కనే ఉండటంతో పవర్ సప్లయ్ నిలిపివే శారు. మరో వైపు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల భద్రత మధ్య కూల్చివేత పనులు చేపట్టారు.అయ్యప్ప సొసైటీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన భవనాన్ని హైడ్రా అధికారులు కూల్చివేశారు.భారీ క్రేన్ సాయంతో కూల్చివేతలు చేస్తున్నారు. ఇది జీ ప్లస్ 5 భవనం ముందుగా పిల్లర్లకు సంబంధించిన గోడలను కూల్చివేశారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన గ్రామస్తులు



**అదిలాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుం ది. అటవీ అధికారుల ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం గ్రామస్తులు దాడి చేసినట్లు సమాచారం. ఆదివారం తెల్లవారు జామున కేశవపట్నంలో అటవీ అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించగా.. పలువురి ఇళ్లలో కలప దుంగలు,ఫర్నిచర్ లభ్య మయ్యాయి. దీంతో అటవీ శాఖ అధికారులు కలప దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో అటవీ అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనలో జాధవ్ నౌశిలాల్ అనే బీట్ ఆఫీసర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. అంతేకాకుండా అటవీ శాఖకు సంబంధించిన ఓ వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు కేశవపట్నం గ్రామానికి చేరుకున్నారు. అనంతరం గ్రామాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు.

# ఉత్సవాల్లో రబింద్రా విద్యార్థుల ప్రతిభ



**ముధోల్ (మన వెలుగు) జనవరి 05 :** మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా ఉత్సవాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి కలెక్టర్ అభిలాష అభినవ్ చేత ప్రశంసలు పొందారు. విద్యార్థులు స్వయంగా గీసిన చేర్యాల పెయింటింగ్ లను నిర్మల్ ఉత్సవాల్లో ప్రదర్శించారు. అదేవిధంగా భారత అంతరిక్ష సంస్థ ఆధ్వర్యంలో రోదసిలో పంపే వివిధ ఉపగ్రహాల పనితీరును వివరించిన తీరు జిల్లా స్థాయి అధికారులను సైతం అబ్బురపరిచింది. విద్యార్థులు నిర్మల్ ఉత్సవాల్లో ప్రదర్శించిన పెయింటింగ్స్- అంతరిక్ష పరిశోధన సంస్థ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల వెంట పాఠశాల ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.మన వెలుగు జనవరి మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా ఉత్సవాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి కలెక్టర్ అభిలాష అభినవ్ చేత ప్రశంసలు పొందారు. విద్యార్థులు స్వయంగా గీసిన చేర్యాల పెయింటింగ్ లను నిర్మల్ ఉత్సవాల్లో ప్రదర్శించారు. అదేవిధంగా భారత అంతరిక్ష సంస్థ ఆధ్వర్యంలో రోదసిలో పంపే వివిధ ఉపగ్రహాల పనితీరును వివరించిన తీరు జిల్లా స్థాయి అధికారులను సైతం అబ్బురపరిచింది. విద్యార్థులు నిర్మల్ ఉత్సవాల్లో ప్రదర్శించిన పెయింటింగ్స్- అంతరిక్ష పరిశోధన సంస్థ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల వెంట పాఠశాల ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# ముధోల్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కృషి చేశారు

## - అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేయడం విడ్డూరం



**ముధోల్ ( మన వెలుగు) జనవరి 05 :** ముధోల్ నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంతకుముందు ఉన్న బీటీ రోడ్డుపై సీసీ రోడ్డు700మీటర్లు వేసేయగానే ముధోల్ అభివృద్ధి జరిగిపోయిందా అని ప్రశ్నించారు. రూ.3 కోట్లతో ముధోల్ లోని ప్రతి వీధిలో సిసి రోడ్ల నిర్మాణం ( 9,000 మీటర్లు ) వేశారన్నారు. పశుపతినాథ్ ఆలయం-ముక్తా దేవి ఆలయం-మార్కండేయ ఆలయాల నిర్మాణానికి 64 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. 30 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణానికి 8 కోట్ల నిధులు మంజూరు ( నిర్మాణంలో ఉన్నది ) చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే లేదని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి 1 కోటి రూపాయల నిధులు మంజూరు చేసారన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణానికి 1 కోటి రూపాయలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, కళాశాల నిర్మాణానికి 9 కోట్ల నిధులు, మార్కెట్ కమిటీ గోదాం నిర్మాణానికి 4 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మన ఊరు- మనబడి ద్వారా ఒక కోటి 10 లక్షలు, కేజీబీవీ అదనపు భవన నిర్మాణానికి రెండు కోట్ల 30 లక్షల నిధులు మంజూరు ( నిర్మాణంలో ఉన్నది ), మిషన్ కాకతీయ ద్వారా మూడు చెరువుల పునరుద్ధరణకు 80 లక్షల నిధులు, రైతు వేదిక నిర్మాణానికి 20 లక్షలు, షాదిఖానా నిర్మాణానికి 50 లక్షల రూపాయల మంజూరు ( నిర్మాణంలో ఉన్నది ), ముధోల్ నుండి తానూర్ వరకు డబల్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముధోల్ నుండి ఎల్వతు వరకు బీటీ రోడ్, బస్టాండు చౌరస్తా నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం, ఎం జె పి బీసీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల మంజూరు చేశారని పేర్కొన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల- కళాశాల-ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మున్నూరు కాపు సంఘం- ముదిరాజ్ సంఘం- రజక సంఘం-యాదవ సంఘం-ఎస్సీ కమ్యూనిటీ-మైనార్టీ కమ్యూనిటీ హాల్స్ కి నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. పంట చేనులోనికి గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు, జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణానికి ప్లాట్లు పంపిణీ చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి స్థలం, ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అయినా మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి-జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క ద్వారానే మంజూరు చేయించారు. పనులు చేయించిన వారిని చేయలేదని విమర్శించడం భావ్యం కాదన్నారు. మీరు అపార అనుభవం ఉన్న సీనియర్ నాయకులు ఏదైనా మాట్లాడే ముందు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. ఒకే పార్టీ లో ఉండి ఒకరి పై ఒకరు విమర్శించు కోవటం మంచిది కాదు అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గం లో బలోపేతం చేద్దాం రాబోయే లోకల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం. మేము రాసింది మీ పై విమర్శ కాదు చేసినదే చెప్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఏజాజుద్దీన్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ డి ఖాలీద్, నాయకులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, షమీం, బషీర్, మంత్రివార్ బాబు, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**గొల్లపెల్లి (మన వెలుగు)జనవరి 05 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శనిగారపు మల్లేశం తల్లి ఇటీవల కాలంలో మృతిచెందగా మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**గొల్లపెల్లి (మన వెలుగు) జనవరి 05 :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి కి చెందిన మారుపాక లింగబాబు కు నాలుగు రోజుల క్రితం కుక్కల గూడూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావటంతో మెదడు లో రక్తం గడ్డ కట్టుక పోయి హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకునికి 2007-2008 బ్యాచ్ రూ.75,000 ఆర్థిక సహాయం అందజేశారు. గొల్లపెల్లి రెడ్డి సంఘం రూ.10,000 మరియు శ్రీకృష్ణ ఫౌండేషన్ 10,000 వారు ప్రమాదానికి గురి అయిన వ్యక్తి కి ఆర్థిక సహాయం అందజేశారు.ఇంకా ఎవరైనా సహాయం చేసే దాతలు ఉంటే ఫోన్ నెంబర్ 8142630027 కు గూగుల్ పే చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

# విభాగ స్థాయి పోటీల్లో శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ



**ముధోల్ (మన వెలుగు) జనవరి 05 :** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల సుభద్ర నిలయం భైంసాలో జరిగిన శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆదిలాబాద్ విభాగ్ స్థాయి (జోనల్ స్థాయి)-ఖేల్ కూద్ (ఆటల పోటీలలో) ముధోల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శిశు వర్గ- బాలవర్గ- కిశోరవర్గ స్థాయిలలో పాల్గొని అనేక అంశాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి ప్రాంత స్థాయి (రాష్ట్ర స్థాయి) ఆటలు పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. గెలుపొందిన వారిలో శిశువర్గ నుండి ప్రథమ ఎ. సాత్విక - 400మీ.పరుగు, బాల వర్గ నుండి ప్రథమ ఆర్.యోగిత - 100మీ, 600మీ. పరుగు పందెం జె.పూజ 400 మీ పరుగు పందెం 4-100 రిలే పరుగు పందెం (బాలికలు ) ఎస్.సారిక - గుండు విసురుట, ద్వితీయ కె.సృజన్ - డిస్క్ త్రో, ఎత్తు దూకుట కె.సాత్విక - ఎత్తు దూకుట యం.రాణి బాయి - దూరం దూకుట బి.వీణ - త్రి కూద్ కిశోర వర్గ నుండి ప్రథమ ఎస్. అనిత 800 మీ.1500మీ. పరుగు పందెం అర్సాలొద్దిన్ 3000 మీ. పరుగు పందెం, 4-100 రిలే పరుగు పందెం (బాలికలు %‌ఁ% బాలురు) బి.గంగుతాయి - గుండువిసురుట బి. నాగహర్ష - శూలం విసురుట కబడ్డీ జట్టు ( బాలికలు) ద్వితీయ బి.గంగుతాయి - డిస్క్ త్రో బాడ్మింటన్ ( బాలికలు), బి. శ్రీనివాస్ - దూరం దూకుట బి.నాగహర్ష - డిస్క్ త్రో కబడ్డీ జట్టు (బాలురు) ఉన్నారు. గెలుపొందిన వారికి పాఠశాల సమితి-ప్రబంధకారిణి సభ్యులు, ప్రధానాచార్యులు, అకిడమిక్ ఇంచార్జీ, ఆచార్యులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. వీరందరూ ప్రాంత స్థాయి ఆటల్లో ప్రతిభ కనబరిచి క్షేత్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఛాంపియన్ షిప్ పొందడమే కాకుండా వచ్చే సంవత్సరం (2025-26) విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలు ముధోల్ లో నిర్వహించుటకు శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఖేల్ కూద్ పతాకాన్ని పొందారు

# ఏపీ, తెలంగాణ మధ్య పోటీ అవసరం లేదు



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 05 :** ఏపీ రెండూ కలిసి అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు సాగాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా మూడు రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తెలంగాణ, ఏపీ మధ్య పోటీ అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాలు రెండూ కలిసి అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. దీనికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందామని అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా మూడు రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల ముగింపు కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రారంభమైందని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగని గుర్తుచేశారు. జాతీయ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. తెలుగువారైన నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, జీ వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని కొనియాడారు. చంద్రబాబు, వైఎస్సార్ కొంత మేర ప్రభావం చూపినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిందన్నారు.